keratam.in

కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
www.digital.keratam.in

శనివారం, 21 అక్టోబర్ 2023




## దైవంతో సమానంగా

# మొక్కలను పూజించాలి

◆ ప్రకృతి ప్రేమికుడు మొక్కల.రాజశేఖర్

**కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**

నవరాత్రుల వేడుకల సంధర్భంగా అమ్మవారిని వన దుర్గగా అలంకరించి పోజించేటప్పుడు మొక్కలను సైతం దైవంతో సమానంగా పెట్టి పూజించి ఆ మొక్కలను భక్తులకు అందజేయాలని ప్రకృతి ప్రేమికుడు మొక్కల.రాజశేఖర్ కోరారు. సింగరేణి కార్పోరేట్ సెంట్రల్ వర్క్ షాప్‌లో వేంచేసి వున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి వద్ద మొక్కల రాజశేఖర్ వినూత్నంగా దేవుళ్ళ ప్రతిమలను పూజించేటప్పుడు కొన్ని మొక్కలను కూడా ఆ దేవుల్ల వద్ద ఉంచి పూజించిన తర్వాత వాటిని భక్తులకు ఇవ్వాలనే ఉద్దేశంతో" కొన్ని మొక్కలను కూడా అమ్మవారి వద్ద పెట్టి, పూజ అయిన తర్వాత ఆ మొక్కల్ని భక్తులకు పంచి పెట్టారు. ఇలా ఆలయ ఆవరణలో భక్తులు, ప్రముఖుల సమక్షంలో నాటించారు. ప్రతీ సంవత్సరం నవరాత్రులలో వనదుర్గా అమ్మ వారిని




పూజించేటప్పుడు కొన్ని మొక్కలను కూడా పూజించి ఆ మొక్కలను నాటేటందుకు భక్తులకు పంచాలని మొక్కల.రాజశేఖర్ కోరారు.



# ఐక్యతతో ముందుకు..

3

**చిన్న చిన్న అభిప్రాయబేధాలను సరిచేశాను**

- ◆ వనమా ఘన విజయానికి తామంతా అంకితభావంతో పని చేస్తాం
- ◆ కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకే కౌన్సిలర్స్, నాయకులతో భేటీ
- ◆ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
- ◆ వనమా రాఘవపై అలిగిన 20మంది కౌన్సిలర్లు
- ◆ అసమ్మతి కౌన్సిలర్లతో 3గంటల పాటు సాగిన వద్దిరాజు సమావేశం
- ◆ బిఆర్ఎస్ గెలుపునకు ముందుకు సాగేందుకు ఒప్పించిన ఎంపి






# అరుదైన సర్జరీలకు కేరాఫ్‌గా

# శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

- రోడ్డు ప్రమాదంలో మహిళ కుడి కాలు పెద్ద ఎముక ఫ్రాక్చర్
- తీవ్ర రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమం
- అధునాతన పద్ధతులతో మహిళకు ఆపరేషన్
- ప్రముఖ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డా.ఎన్.వేణుగోపాల్ ఆధ్వర్యంలో సర్జరీ విజయవంతం
- ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా.ఎన్.శైలేష్‌కుమార్ నైపుణ్యంతో ఒక్క రోజులోనే తిరిగి నడిచిన మహిళ

చుంచుపల్లి, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)

అరుదైన సర్జరీలకు కేరాఫ్‌గా చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలోని బైపాస్ రోడ్డులో గల శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిలుస్తోంది. ఇటీవల వరుస మేజర్ ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసి రోగుల కుటుంబాల్లో ఆనందపు వెలుగులు నింపుతోంది శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నడికుడి శైలేష్‌కుమార్ ఎంబిబిఎస్, డిఎన్‌బి(ఆర్థో) సారధ్యంలో నడుస్తున్న ఈ



ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ కేసులకు సంబంధించి మంచి ఫలితాలు సాధిస్తూ అందరిచేతా ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా రోడ్డు ప్రమాదంలో కుడి కాలు పెద్ద ఎముక విరిగి తీవ్ర రక్తస్రావమై ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ఓ మహిళకు విజయవంతంగా ఆపరేషన్ చేసి ఒక్క రోజులోనే తిగిరి ఆ మహిళను నడిపించారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన ఓ 44 ఏండ్ల మహిళ వారం క్రితం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కుడి కాలు పెద్ద యముక ఫ్రాక్చర్ అయింది. అంతే కాదు రక్తం కూడా ఎక్కువగా పోవడంతో ఆమె పరిస్థితి ప్రమాదకరంగా మారింది. వెంటనే చుంచుపల్లి మండల పరిధిలోని



విద్యానగర్ కాలనీలోని బైపాస్ రోడ్డులో గల శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సంప్రదించగా, ఆ మహిళకు వెంటనే బ్లడ్ టెస్ట్ చేయగా, తనకి రక్తం చాలా తక్కువ ఉందని నిర్ధారణకు రావడం జరిగింది. తన హీమోగ్లోబిన్ శాతం కేవలం 5% ఉంది. సాధారణంగా 10శాతం కంటే ఎక్కువ ఉండాలి. దీంతో ఆ మహిళకు ముందు జాగ్రత్తగా 3 రక్తం బాటిల్స్ ఎక్కించి అనంతరం సర్జరీకి తీసుకోవడం జరిగింది. అత్యంత జాగ్రత్తగా మత్తు మందు డాక్టర్, ప్రముఖ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ వేణుగోపాల్ నడికుడి ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ నడికుడి శైలేష్‌కుమార్ అత్యంత నైపుణ్యంతో అనుభవంతో, సర్జరీ చేసి విరిగిన తన కుడి ఎముక కాలు పెద్ద ఎముకను తిరిగి పున:ర్ణిమించారు. మరుసటి రోజు పేషంట్‌ని నడిపించి, పేషంట్ మొహంలో చిరున్నవుతో డిశ్చార్జ్ చేశారు. ఈ సర్జరీ విజయవంతం కావడం పట్ల శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నడికుడి శైలేష్‌కుమార్ ఎంబిబిఎస్, డిఎన్‌బి(ఆర్థో) మాట్లాడుతూ మొత్తం టీమ్ ఎఫర్టే దీనికి కారణం అని టీమ్ మొత్తానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు ప్రధాన నగరాలకు ధీటుగా వైద్య సదుపాయాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అధునాతన పరికరాలతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ఉండేలా తమ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. నిష్ణాతులైన వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆస్పత్రి 24గంటలు అందుబాటులో ఉంటుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నడికుడి శైలేష్‌కుమార్ ఎంబిబిఎస్, డిఎన్‌బి(ఆర్థో) తెలిపారు.



డాక్టర్ నడికుడి శైలేష్‌కుమార్

# వార్డుల్లో సమస్యలు విలయతాండవం

- కొత్తగూడెం ప్రజలకు తీరని కష్టాలు..అవకాశం ఇస్తే పోరాడుతా..
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్



కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని..అవకాశం ఇస్తే పరిష్కారానికి కృషి చేస్తానని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ స్పష్టం చేశారు."మన కొత్తగూడెం..మన కామేష్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 1వ వార్డు,2వ వార్డు,3వ వార్డుల్లో కొనసాగింది.అనంతరం పర్యటనలో తిష్టవేసి ఉన్న సమస్యలను ప్రజలనుంచి తెలుసుకొని నమోదు చేసుకున్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ ఫస్ట్ గ్రేడ్ గా అప్డేట్ అయినప్పటికీ సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా పెరుకపోయాయని విమర్శించారు.ప్రజల సమస్యలు గాలికి వదిలేసి మున్సిపల్ సిబ్బంది కేవలం కౌన్సిలర్లకు మాత్రమే పనిచేస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా సంక్షేమ పథకాల్లో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పది సంవత్సరాలు అవుతున్న అమలుకు నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దారిద్రరేఖ దిగువన ఉన్న నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు పొందే అదృష్టం లేకపోవడం దారుణమన్నారు.కేవలం కొన్ని వర్గాలకే రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అందజేస్తూ..నిజమైన లబ్ధిదారులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ దౌర్జన్యం.. ఈ దోపిడీ ఎంత కాలం కొనసాగుతుందో అర్ధంకాని పరిస్థితుల్లో ప్రజలు మార్పు దిశగా ఎదురుచూస్తున్నారని గుర్తుచేశారు. ప్రజలు' 'కొత్తగూడెం" బిడ్డగా గుర్తించి ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు లిగంధం మల్లికార్జున్ రావు,సాయి,శరత్,వినయ్,సోను,కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యతతో ముందుకు..

- చిన్న చిన్న అభిప్రాయబేధాలను సరిచేశాను
- వనమా ఘన విజయానికి తామంతా అంకితభావంతో పని చేస్తాం
- కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకే కౌన్సిలర్స్, నాయకులతో భేటీ
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
- వనమా రాఘవపై అలిగిన 20మంది కౌన్సిలర్లు
- అసమ్మతి కౌన్సిలర్లతో 3గంటల పాటు సాగిన వద్దిరాజు సమావేశం
- బిఆర్ఎస్ గెలుపునకు ముందుకు సాగేందుకు ఒప్పించిన ఎంపి

**కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెంలో బీఆర్ఎస్ ఐకమత్యంతో ముందుకు సాగుతున్నదని, చిన్న చిన్న అభిప్రాయబేధాలను సరిచేశానని, కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ఘన విజయానికి తామంతా అంకితభావంతో పని చేస్తామని, కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకే కౌన్సిలర్స్, నాయకులతో భేటీ అయ్యానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో మునిసిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవపై అలిగిన 20 మంది కౌన్సిలర్లతో కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, నియోజకవర్గ సమన్వయకర్తలు సర్ధార్ పుటం పురుషోత్తం రావు, విష్ణుమూర్తిలతో కలిసి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు



రవిచంద్ర ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సుమారు 3గంటల పాటు జరిగిన ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నిర్ణయించిన బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఘన విజయానికి తామంత అంకితభావంతో ముందుకు సాగుతామనే ఏకాభిప్రాయానికి తీసుకొచ్చారు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కొత్తగూడెం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగుతున్నామని, చిన్న చిన్న అభిప్రాయబేధాలను సరి చేయడం జరిగిందన్నారు. వనమా భారీ ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. కొత్తగూడెంలో వచ్చే నెల 5వ తేదీన జరిగే బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకు గాను కౌన్సిలర్స్, నాయకులకు బాధ్యతలు అప్పగించడానికి సమావేశమయ్యామని చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రముఖ నాయకుడు భీమా శ్రీధర్ మాట్లాడుతూ, కేసీఆర్, రవిచంద్రల నాయకత్వంలో వెంకటేశ్వరరావు గెలుపునకు తామందరం కలిసికట్టుగా చిత్తశుద్ధితో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.










## ఎన్నికల విధులు నిర్వహణకు అదనపు సిబ్బందిని
# అందుబాటులో ఉంచాలి

- రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్
- జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**



ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు నిర్వహణ తదితర అంశాలపై శుక్రవారం రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రటరీ లోకేష్ కుమార్, మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఎన్నికలు- 2023కు సంబంధించి ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్‌లకు మాస్టర్ ట్రైనర్స్‌చే శిక్షణ తరగతులు నిర్వహించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహణకు అదనంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహణకు 7 వేల మంది వరకు సిబ్బంది అవసరమున్నదని ఇప్పటికే 6300 మంది వివరాలను డేటా ఎంట్రీ చేయడం జరిగినట్లు చెప్పారు. మిగిలిన 700 మంది వివరాలు డేటా ఎంట్రీ చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.







## అంబరాన్ని తాకిన

# బతుకమ్మ సంబరాలు

### ఆటపాటలతో మారుమోగిన ఐడిఓసి కార్యాలయం

- అన్ని శాఖలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో హాజరు
- బతుకమ్మకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ప్రత్యేక పూజలు



**కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**

శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. అన్ని శాఖలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు రంగు రంగు పూలతో తయారు చేసిన బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆడారు. అందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సంతోషంగా, ఆనందంగా ఉండాలని దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎపుడు ఉద్యోగ విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులు ఎంతో ఉల్లాసంగా బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ వేడుకల్లో జడ్పి సీఈఓ విద్యాలత, సంక్షేమ అధికారి విజేత, వైద్యాధికారి డా శిరీష, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, బిసి సంక్షేమ అధికారి ఇందిర తదితర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవముగా సింగరేణి

# బతుకమ్మ సంబురాలు

**కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని శుక్రవారం ప్రకాశం స్టేడియం నందు వైభవముగా సింగరేణి బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో సింగరేణి సేవా సమితి సభ్యులు, మహిళలు బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డైరక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కే శ్రీనివాస్ , డైరక్టర్ పి అండ్ వారి సతీమణి కల్యాణి శ్రీనివాస్, జి వేంకటేశ్వర రెడ్డి, వారి సతీమణి సునితా వెంకటేశ్వర రెడ్డి, జిఎం కే.బసవయ్య, అంజలీ వేంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా





నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఒక్కొక్క రోజుకి ఒక్కొక్క పేరుతో ముద్దుగా పిలుచుకుంటారని, ఈ రోజు బతుకమ్మను వేపకాయల బతుకమ్మ అంటారని, ఆఖరున సద్దుల బతుకమ్మతో ఈ సందోహం పూర్తవుతుందని అన్నారు. చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైవిధ్యంని ప్రతిబింబించేలా కంపెనీలో కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపి బతుకమ్మ సంబురాలను ప్రారంభిస్తున్నట్లు లాంఛనంగా ప్రకటించారు. మహిళలు గౌరమ్మను పూజిస్తూ ప్రకృతి విపత్తుల నుంచి అందరినీ కాపాడాలని ఆకాంక్షిస్తూ గౌరీ దేవికి పూజలు చేస్తారన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజిస్తూ ఆరాధించే ఏకైక పండుగ ఇదేనని అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రధమ, ద్వితీయ, తృతీయ, పాల్గొన్న అందరికీ ప్రోత్యహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో జిఎం (సెక్యూరిటీ) బిఆర్. దీక్షితులు, జిఎం ఈఈ అండ్ సీఎస్ అర్ కవిత నాయుడు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాసరావు, డీజిఎం(ఈ అండ్ ఎం) రాజీవ్ కుమార్, డీజీఎం పర్సనల్ వేణుగోపాల రావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎంలు సుశీల్ కుమార్, కే.శివ కుమార్, నాగేశ్వర రావు, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అధికారులు, సేవా సెక్రటరీ మునీల, సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.



## కొల్లు పద్మ ఆధ్వర్యంలో

# అమ్మవారికి ప్రత్యేక పూజలు

### పూజలో పాల్గొన్న మహిళలకు పసుపు కుంకుమలు అందజేత

**కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**



ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ నవరాత్రుల పూజలో భాగంగా అమ్మవారి మండపం దగ్గర కుంకుమ పూజ చేశారు. అనంతరం అమ్మవారి పూజలో పాల్గొన్న మహిళలు అమ్మవారితో సమానంగా భావించి వారికి పసుపు కుంకుమలు పూలు గాజులు పెట్టి వారితో పూజ చేసిన కుంకుమ బొట్టు పెట్టించుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దగ్గర కుంకుమ పూజ చేయడం చాలా విశేషంగా ఉందన్నారు. ఆ చల్లని తల్లి అనుగ్రహంతో తామందరం నిండు నూరేళ్ళు పసుపు కుంకుమలతో పిల్లాపాపలతో సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ పూజ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# అంబరాన్ని తాకిన సంబురాలు

## కొత్తగూడెం ఏరియాలో ఫ్యామిలి డే, బతుకమ్మ వేడుకలు

కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌లోని ప్రగతి వనం నందు ఫ్యామిలి డే, బతుకమ్మ ఆటపాట సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంతాలలో ఉంటున్న ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి. వేంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరైన సింగరేణి కార్మికులకు అధికారులకు, సింగరేణి కార్మిక సంఘ నాయకులకు, మహిళలకు, ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు ఈ ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలు నిర్వహించడం జరిగిందని, ఈ వేడుకలలో ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో హాజరై ఆహ్లాదంగా గడపాలని ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేశారన్నారు. బతుకమ్మ ఆట పాట కార్యక్రమం సందర్భంగా బతుకమ్మ ఆట పాట, డాన్స్, మిమిక్రీ, వివిధ సంస్కృత కార్యక్రమలతో వచ్చిన వారిని



అలరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో బతుకమ్మలను తీసుకొచ్చిన వారికి పోటీలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని మహిళా ఉద్యోగులకు, సింగరేణి సేవ సమితి సభ్యులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలు పొందిన వారికి బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు, జి.సునీత వెంకటేశ్వర రెడ్డి, జి.మధురవాణి శాలెం రాజు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజీఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజీఎం (ఈ అండ్ ఎం) వి.దుర్గాప్రసాద్, పివికె.5ఇంక్లైన్ మైన్ ఏజెంట్ బి.రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికెఓసి శ్రీరమేష్, ఏరియా సర్వే ఆఫీసర్ ఎస్. సదానందం, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, డీ.జీ.ఎం. పివికె.5ఇంక్లైన్ మైన్ పాలడుగు శ్రీనివాస్, ఏరియా క్వాలిటీ మేనేజర్ మదన్మోహన్, ఏరియా ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణ రెడ్డి, రెస్క్యూ మేనేజర్ బి.అనంత రామయ్య, డివై.పి.ఎం జీకేఓసి ఎం. శ్రావణ్ కుమార్, జికేఓసిమ మేనేజర్ మురళి, సీనియర్ పిఓలు ఎం.మురళి, అజయ్, జి.సంఘమిత్ర, ఎస్టేట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, ఉద్యోగులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# రూ.711 కోట్ల లాభాల వాటా
# బ్యాంకు ఖాతాలలో జమ

- టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)



2022 23 సంవత్సరానికి గాను వచ్చిన లాభాల్లో 32 శాతం అనగా 711 కోట్ల రూపాయలను బ్యాంకు ఖాతాలలో జమ చేయబడిందని టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తెలిపారు. సింగరేణి సంస్థకు ఈ సంవత్సరం వచ్చిన లాభాలు 2002 కోట్ల నుండి 32 శాతం కార్మికులకు చెల్లించాలని ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో టిబిజికెఎస్ అధ్యక్షులు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య, ఎంపీ ఎమ్మెల్యేల సహకారంతో కోరిన పిమ్మట ముఖ్యమంత్రి కేసిఆర్ సింగరేణి యాజమాన్యాన్ని 32 శాతం వాటా చెల్లించాల్సిందిగా గత నెల 26వ తారీఖున ఆదేశించారని, ఒకవేళ 27వ తారీఖున నోటిఫికేషన్ వస్తుందేమో అని ఒకరోజు ముందుగానే లాభాల వాటాకై ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ నెల 16వ తారీఖున లాభాల వాటా చెల్లింపునకై సింగరేణి యాజమాన్యం సర్కులర్ జారీ చేయగా, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలక్షన్ కమిషన్ పర్మిషన్ తీసుకోవడానికి కొద్దిగా ఆలస్యం జరిగితే కార్మికులను అయోమయానికి గురిచేయాలని ఎలాగైనా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని కొన్ని దుష్టశక్తులు విపరీత ప్రయత్నాలు చేశాయన్నారు. కానీ టిబిజికెఎస్ కేంద్ర నాయకత్వం, బ్రాంచ్ నాయకత్వం తప్పనిసరిగా దసరా లోపు లాభాల వాటా చెల్లించేలా చేస్తామని చెప్పడం జరిగింది. కానీ పదేపదే ఒక అబద్ధాన్ని ప్రచారం చేయడం ద్వారా కార్మికులను అధైర్యపరచాలని చూసే జాతీయ సంఘాలకు గుణపాఠంగా కొన్ని నిమిషాలలోనే మీ ఖాతాలలో లాభాల వాటా జమ చేస్తారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. కావున కార్మికులు మీ సమస్యలపై అనునిత్యం పోరాడే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్న ఇందుకు సహకరించిన గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకి, కేంద్ర నాయకత్వానికి కొత్తగూడెం ఏరియా కార్మికుల అందరి తరపున టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, రీజినల్ సెక్రెటరీ కూసన వీరభద్రం కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేసీఆర్ పథకాలు శ్రీరామరక్ష

- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ, మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న పథకాలు శ్రీరామరక్షగా నిలుస్తాయని కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు.పాత పాల్వంచలోని వనమా స్వగృహంలో శుక్రవారం పాల్వంచ పట్టణ, మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వనమా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుపేదల పాలిట దేవుడని, వారి సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను ప్రజలు మరోసారి ఎన్నుకునేలా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం గావించాలని వనమా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ నవంబర్ 5 తేదీన కొత్తగూడెం ప్రకాశం గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారని, కార్యకర్తలు అవిరామంగా సభ విజయవంతం చేసేలా కృషి చేయాలని వనమా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వనమా రాఘవేంద్రరావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆచార్యులు, మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాథం, ఆత్మ కమిటీ డైరెక్టర్ కాల్వ ప్రకాశరావు, పెద్దమ్మ గుడి డైరెక్టర్లు బేతంశెట్టి విజయ్, బండి చిన్న వెంకటేశ్వర్లు, గంధం వెంగళరావు, ముత్యాల ప్రవీణ్, కాటారపు లక్ష్మీనారాయణ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు వనమా రామకృష్ణారావు, కొత్వాల సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, ముత్యాల వీరభద్రరావు, కొత్తపల్లి సోమయ్య, పెండ్యాల కృష్ణమూర్తి, సందు ప్రభాకర్, వీర్రాజు, నరేందర్ రెడ్డి, నవభారత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.





# సివిల్ డిపార్ట్మెంట్లో దేవి నవరాత్రుల ఉత్సవాలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సివిల్ ఏజీఎం రామకృష్ణ
- అన్నదాన నిర్వహించిన ఏజీఎం దంపతులు

రుద్రంపూర్, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)

రుద్రంపూర్ ఫైవ్ ఇంక్లైన్‌లో సివిల్ డిపార్ట్మెంట్‌లో దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఏజీఎం సివిల్ రామకృష్ణ ఆధ్వర్యంలో సివిల్ కాంట్రాక్టర్స్ వారు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవీ నవరాత్రులు గత పది సంవత్సరాలుగా సివిల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ ఏజీఎం రామకృష్ణ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది దాన్లో భాగంగానే శుక్రవారం కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1200 మంది భక్తులు పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ రామకృష్ణ, జయ శ్రీ దంపతులు, సివిల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్లు, ఇంజనీర్లు, ఆదిలక్ష్మి, ఎస్ఓటు జిఎం పిఓ, సివిల్ కాంట్రాక్టర్స్, సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.